**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**శ్రీనివాస కల్యాణం జరుపుటకు దరఖాస్తు ఫారము**

**భాగము- ఎ (నిర్వహాకుల వివరాలు)**

1. దరఖాస్తుదారుని పేరు :
   పూర్తి చిరునామా :
   ఇ.మెయిల్ ఐ.డి :
   ఫోన్ నెంబర్ (సెల్) :
   ఫోన్ నెంబర్ (ల్యాండ్ లైన్) :
2. సంస్థ/ట్రస్ట్/సొసైటి/దేవాలయం అయినచో
   రిజిస్ట్రేషన్ నెంబర్ :
3. దరఖాస్తుదారు చేయు కార్యక్రమ వివరాలు :
   (ప్రత్యేక పేజీలో వ్రాయండి)
4. ఇతర అధ్యాత్మిక/మతపర వ్యవస్థలు అయినచో వివరాలు
   పేరు :
   అడ్రసు :
   ఫోన్ నెంబర్ :
   సంప్రదింపులకు ప్రత్యామ్నాయ వ్యక్తి వివరాలు :
   1. పేరు :
      ఫోన్ నెంబర్ :
   2. పేరు :
      ఫోన్ నెంబర్ :
5. ఆర్థిక సంబంధిత వివరాలు

1. ఫోన్ నెంబర్ :
2. గత సంవత్సరమునకు సంబంధించిన ఆదాయపు
   పన్ను రిటర్నులు జతపరుచుము :

6. కల్యాణం నిర్వహించుట కొరకు మూడు అనువైన
   తారీఖులు :
   (దరఖాస్తు తేదీ నుండి మూడు నెలల పైబడి వ్యవధి ఉండవలెను )
   1వ అనువైన తేదీ :
   2వ అనువైన తేదీ :
   3వ అనువైన తేదీ :
7. గతంలో చేపట్టిన అధ్యాత్మిక కార్యక్రమాల వివరాలు :
8. ప్రస్తుతం మీ ఊరిలో శ్రీనివాస కల్యాణం కోరుటకు గల
   కారణాలు :

## భాగము- బి (ప్రాంగణము వివరాలు)

1. ప్రాంగణము పేరు మరియు వివరాలు :
2. ఎవరికి సంబందించినది : ప్రభుత్వము / స్థానిక సంస్థలు / ప్రైవేటు

   ప్రాంగణము ప్రైవేటు వ్యక్తులదైనచో

   వ్యక్తి పేరు :

   వృత్తి :

   ఫోన్ నెంబరు :
3. ప్రాంగణము యొక్క దూరము (కి.మీటర్లలో) :
   a. బస్టాండ్ నుండి :
   b. రైల్వే స్టేషన్ నుండి :
4. ప్రాంగణము గల పట్టణమునకు దగ్గరలో విమానాశ్రయము కలదా! :

   ఉన్నచో, ప్రాంగణము నుండి దూరము :
5. ఇతర విశాలమైన ప్రత్యామ్నాయ మైదానములు ఉన్నచో వివరాలు తెలుపుము :
6. వీలైనచో ప్రాంగణము గల ప్రదేశము పటము గీచి దాని కెపాసిటి మరియు పార్కింగ్ వివరాలు అందులో తెలపండి :
   a. బహిరంగ ప్రదేశము అయినచో విస్తీర్ణము :
   b. కట్టడమైనచో దాని కెపాసిటి :
7. కల్యాణము చూచుటకు భక్తులు ఎందరు వచ్చేదరో అంచనా :
8. పార్కింగ్ స్థలము వివరాలు :

   (నమూనాలో కొలతలు తెలపండి)
9. ప్రాంగణము చేరుకొనుటకు అనువైన రోడ్డు సదుపాయము కలదా! :
10. ప్రాంగణము నందు విద్యుత్ సౌకర్యము కలదా! :
11. ప్రాంగణము నందు త్రాగునీరు సౌకర్యము కలదా! :
12. వేదిక మీద కూర్చోబెట్టతలచిన నిర్వాహకులు, దాతలు, వి.ఐ.పి.లు సంఖ్య(పేర్లు తెలపండి ) :

## భాగము- సి (ఆర్థిక, ఇతర అవసరాలు )

| వ సం | వస్తువుల పేర్లు | పరిమాణము | అంచనా వ్యయం రూ!!లలో |
|---|---|---|---|
| | పూజా సామగ్రి | | |
| 1. | హోమగుండం | | |
| 2. | పీటలు ( అందులో ఒకటి కూర్మాసనం ) | | |
| 3. | దీపస్థంబాలు | 02 (4 అ. ఎత్తు) | |
| 4. | సమిదలు | | |
| | a. జిల్లేడు b.చంద్ర | | |
| | c. జమ్మి d.మొదుగా | | |
| | e. గరిక f. ఉత్తరేని | | |
| | g.మేది / అత్తి h.దర్బ | | |
| | I రావి | | |
| 5. | మూకుళ్ళు | 10 | |
| 6. | పాలికలు | 10 | |
| 7. | టేబుల్స్ - 2(రెండు) | 4X3X3 అ. | |
| 8. | టీపాయి | 3X2X2.5 అ. | |
| 9. | పసుపు | 200 గ్రాములు | |
| 10. | కుంకుమ | 100 గ్రాములు | |
| 11. | చందనము | 100 గ్రాములు | |
| 12. | బియ్యము (అక్షింతల కొరకు ) | 10 కిలోలు | |
| 13. | కర్పూరము | 250 గ్రాములు | |
| 14. | అగరబత్తీలు | 5 ప్యాకెట్లు | |
| 15. | నెయ్యి | 4 కిలోలు | |
| 16. | విస్తరాకులు | 25 | |
| 17. | కొబ్బరికాయలు | 10 కాయలు | |
| 18. | ఏలకులు | 50 గ్రాములు | |
| 19. | లవంగాలు | 50 గ్రాములు | |
| 20. | బెల్లం | 3 కిలోలు | |
| 21. | ఒత్తులు (దూది) | 250 గ్రాములు | |
| 22. | నవధాన్యాలు | 1/2 కిలో | |
| 23. | బియ్యపు పిండి | ½ కిలో | |
| 24. | చక్కెర | 1 కిలో | |
| 25. | తమలపాకులు | 1 కట్ట | |
| 26. | వక్కలు | 100 గ్రాములు | |
| 27. | పండ్లు | 5 రకాలు (5 డజన్లు) | |

| పూల వివరాలు | | | |
|---|---|---|---|
| 1. | లిల్లీ  పుష్పాలు | 10 కిలోలు | |
| 2. | చామంతి | 15 కిలోలు | |
| 3. | రోజాలు | 10 కిలోలు | |
| 4. | సరాలకు పచ్చని ఆకులు | 5 కిలోలు | |
| 5. | తులసి | 15 కిలోలు | |
| 6. | మరువము | 10 కిలోలు | |
| 7. | బెంగళూరు రోజాలు | 1000 పూలు | |
| 8. | మల్లెలు, కనకంబరాలు (సరాలు) | 2 కిలోలు | |
| 9. | బంతి పూలు | 50 కిలో లు | |
| వేదిక | | | |
| 1. | స్టేజి<br>(30x 40 పొడవు వెడల్పు, 6" ఎత్తుతగ్గకుండా) | | |
| 2. | తి.తి.దే నిర్దేశించిన ప్రకారం వెనుక తెర<br>(బ్యాక్ డ్రాప్ – పద్మావతి పరిణయము ఫొటో) | | |
| 3. | పందిళ్ళు | | |
| 4. | అరటి చెట్లు (బోదెలు) | | |
| 5. | పూల అలంకరణ | | |
| 6. | మామిడి ఆకుల తోరణాలు | | |
| 7. | విద్యుత్తు అలంకరణ | | |
| 8. | మైకు సెట్లు | 15 స్టాండు మైకులు<br>3 కార్డ్ లెస్ మైకులు | |
| | ఇతరములు | | |
| 1 | తి.తి.దేవస్థాన సిబ్బందికి వసతి | 20 రూములు | |
| 2. | తి.తి.దేవస్థాన సిబ్బందికి భోజన<br>సదుపాయము | 60 మందికి<br>వున్నన్ని రోజులకు | |
| 3. | బందోబస్తు సిబ్బందికి | | |
| 4. | వాలంటీర్లు | | |
| 5. | ఫైరింజిన్ | | |
| 6. | అంబులెన్స్ | | |

## భాగము- డి (ఆర్థిక, ఇతర వనరులు సమకూర్చడము )

| వ.సం | దాత పేరు మరియు అడ్రస్సు | వస్తురూపేణా | | | నగదు(రూ) | మొత్తం విలువ |
|---|---|---|---|---|---|---|
| | | వస్తువు | పరిమాణము | విలువ(రూ) | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7=(5+6) |
| | | | | | | |
| | | | | | | |

## భాగము- ఇ (భక్తులకు ఉచిత పంపిణీ నిమిత్తం తి.తి.దే. నుండి ఆశిస్తున్న వస్తువులు )

| వ.సం | అవసరమగు వస్తువు | ధర (రూ) | పరిమాణము | విలువ(రూ) | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | చిన్న లడ్డూలు (25 గ్రా) | 3.50 (ఒక్కటి) | | | నిర్వహకులే కొనుగోలు చేసి, రవాణా చేయవలెను |
| 2. | కుంకుమ ప్యాకెట్లు | | | | స్టాకు లభ్యతను బట్టి తి.తి.దే వారిచే పంపిణీ |
| 3. | కంకణాలు | | | | |

## భాగము- యఫ్ (డిక్లరేషన్ )

పైన కనబరిచిన వివరాలు నాకు/మాకు తెలిసినంతవరకు వాస్తవము. కళ్యాణము నిర్వహణలో తి.తి.దే వారి నిబంధనలు/షరతులకు లోబడి ఉంటాము. తి.తి.దే వారి ఆదేశాలు పాటించుటలో విఫలమైనచో నేను /మేము అందులకు భాద్యత వహిస్తాము.

దరఖాస్తునిదారుని సంతకం

## షరతులు మరియు నిబంధనలు

1. తి .తి.దే వారి సమయ లభ్యత, సిబ్బంది అందుబాటును బట్టి ప్రతిపాదనలు అంగీకరింపబడును.
2. కనీసం 3 నెలలు ముందుగా దరఖాస్తు చేసుకోవలయును.
3. తి.తి.దే వారికి దరఖాస్తు పంపినంతమాత్రన నిర్వాహకులకు శ్రీనివాస కళ్యాణము మంజూరు పొందుటకు హక్కులు చేకూరవు.
4. దరఖాస్తులో పొందుపరచిన వివరాలు, తి.తి.దే సిబ్బంది తనిఖీ, విచారణ నివేదికకు సరిపోయినపుడు మరియు ప్రాంగణము అనుకూలతను బట్టి ప్రతిపాదనలు అంగీరించబడును.
5. ప్రతిపాదనలు అంగీకరించినట్లయితే ప్రాధాన్యత క్రమమును బట్టి శ్రీనివాస కళ్యాణ కార్యక్రమము తేదీ నిర్ణయించబడును.
6. ప్రతిపాదనలు అంగీకరించిన తరువాత కూడా కార్యక్రమము రద్దుచేయుటకు/వాయిదా వేయుటకు తి.తి.దే వారికి అధికారము కలదు.
7. ప్రాంగణము వద్ద రాజకీయ ఉపన్యాసములు, సంభాషణల ప్రసక్తి ఉండకూడదు. ఇది పూర్తిగా రాజకీయేతర కార్యక్రమము.
8. వేదిక మీద గల స్థలము బట్టి వ్యక్తుల ప్రాముఖ్యతను బట్టి స్టేజిమీదకు ఆహ్వానించే అధికారము తి.తి.దే వారికి కలదు.
9. కార్యక్రమము ముగిసిన 30 రోజులలోపు నిర్వాహకులు వారికి వచ్చిన విరాళాలు, ఖర్చు మరియు నిల్వ పైకము తి.తి.దేకు పంపిన వివరాలతో "ఆడిట్ రిపోర్ట్ " పంపవలెను.
10. కార్యక్రమానికి అయిన ఖర్చు పోను మిగిలిన పైకము తి.తి.దే వారికి చెక్కు/డి.డి రూపములో పంపవలెను.
11. దానాలు/విరాళాలు వసూలు చేయుటకు తి.తి.దే ఎవ్వరికీ అధికారము ఇవ్వదు.
12. కార్యక్రమము సజావుగా జరుగుటకు ప్రాంగణము వద్ద ప్రశాంత వాతావరణము వుండుటకు స్థానిక పోలీసుల ద్వారా నిర్వహణకు చర్యలు తీసుకొనవలెను.
13. దరఖాస్తు నందు తెలియ పరచిన అన్ని ఏర్పాట్లు తప్పక చేయవలెను. ఏదైనా లోపము జరిగితే కార్యక్రమము రద్దు చేయబడును.
14. కార్యక్రమము మొత్తము ఇందు నిమిత్తమై పంపబడిన అధీకృత అధికారి పర్యవేక్షణలో జరుగును.
15. కార్యక్రమము విజయవంతమవుటకు కావలసిన ప్రచారము ఇవ్వవలెను.(పత్రికలు, లోకల్ టి.వి.ఛానెల్స్, కరపత్రములు, వాల్ పోస్టర్స్ మరియు ఫ్లెక్సి బ్యానెర్స్)
16. ఈ కార్యక్రమములో పాల్గొను భక్తులు "ప్రవేశ రుసుము" చెల్లించనవసరం లేదు. "ప్రవేశ రుసుము" లేదు అని తెలుపు బ్యానరును ప్రాంగణము నందు బాగా కనబడునట్లు ఏర్పాటు చేయవలెను.
17. అడ్వాన్సు సర్వే టీమునకు తగిన సహకారాన్ని నిర్వాహకులు ఇవ్వవలెను.
18. నిర్వాహకులు విరాళాలు సేకరించుటకు ఎలాంటి హుండీ /కౌంటరు ఏర్పాటు చేయరాదు. తి.తి..దే హుండీలను మాత్రమే అనుమతించబడును.
19. విరాళాల సేకరణకై ఉపయోగించే విరాళాల రశీదు పుస్తకాలు/గోడపత్రికలు/బ్యానర్లు/కరపత్రములు మొదలైన వాటి పైన నిర్వాహకులు తి.తి.దే వారి చిహ్నము వాడరాదు.
20. ప్రాంగణము వద్ద వ్యాపార సంబంధిత అడ్వర్టైస్మెంట్స్ ఏర్పాటు చేయరాదు.
21. స్థానిక అధికారుల నుండి కళ్యాణనికి కావలసిన అనుమతులను నిర్వహకులే పొందవలెను. స్వామివారు, అమ్మవార్ల విగ్రహాలు ప్రాంగణము వద్దకు తీసుకొని పోవుటకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయవలెను.

22. సన్మానము చేయదగిన వ్యక్తులున్నచో వారిపేర్లను ముందే తి.తి.దే వారిచే ఆమోదింప చేసుకొనవలెను. ఈ జాబితా వీలయినంత తక్కువగా వుండవలెను.
23. ఏకాంత సేవలో తప్ప అన్నీ కైంకర్య సేవలలో భక్తులు వీక్షించుటకు అవకాశం కల్పించవలెను. ఇందుకు టికెట్లు అమ్మరాదు.
24. దాతల పేర్ల లిస్టు నిర్వాహకులు ముందుగా తి.తి.దే వారికి తెలుపవలెను.
25. వేదిక వెనుక భాగము నందు ఎవ్వరి ఫోటోలు, బ్యానర్లు అనుమతించబడవు.
26. తి.తి.దే సిబ్బంది వేదికను చేరుటకు పూర్తిగా నిర్వాహకులు సహకరించవలెను. ఉత్సవ మూర్తులు వేదిక వద్దకు చేరినప్పటి నుండి వేదిక తి.తి.దే వారి అధీనం నందు వుండును.
27. సరిపడిన సామర్థ్యము గల ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయవలెను.(జనరేటర్లు)
28. శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ వారు ప్రాధాన్యత హక్కు కలిగివుంటారు. ఇతర ఛానెల్ వారిని కూడా అనుమతించబడిన వారు ఎస్వీ భక్తి ఛానెల్ నుండి సమాచారం తీసుకొని ప్రసారం చేసుకొనవలెను. మద్యలో ఎలాంటి అభ్యంతకర అడ్వర్టైస్మెంట్స్ ప్రసారం చేయరాదు.
29. ఫైరింజను మరియు సిబ్బంది, ప్రధమ చికిత్స వసతి కల్పించవలెను.
30. నిర్వాహకులు తి.తి.దే. సిబ్బందికి మంచి వసతి ఏర్పాట్లు చేయవలెను. స్వామివారి నైవేధ్యము, సిబ్బందికి భోజన వసతి బ్రాహ్మణ వంటవారిచే ఏర్పాటు చేయవలెను.
31. తి.తి.దే సిబ్బందికి నిర్వాహకులు ఎలాంటి దినసరి/ప్రయాణ భత్యములు చెల్లించనవసరం లేదు. తి.తి.దే వారు ఈ భత్యములు చెల్లిస్తారు.
32. చిన్న లడ్డూల ధరను నిర్వహకులే భరించవలెను.
33. ప్రోటోకాల్ ఉత్తర్వులు ఈ కార్యక్రమానికి అన్వయించబడవు.
34. దాతలు వినతి మేరకు నిర్వాహకులు దాతల పేర్లు వారు చెల్లించిన మొత్తము వివరాలు స్టేజికి దూరంగా బహిరంగంగా ఏర్పాటు చేసుకొనవచ్చును.
35. ఈ కార్యక్రమ నిర్వహణకు టికెట్లు విక్రయం అనుమతించబడదు.
36. ఇంటింటి ప్రచారము, ఫ్లెక్సీలు, బ్యానర్లు, అడ్వర్టైస్మెంట్లు ద్వారా తగినంత ప్రచారం చేయవలెను. రెండు ప్రధాన దిన పత్రికలలో ఈ విషయమై ప్రచురణ ఇవ్వవలెను.
37. ప్రాంగణము వద్ద మరియు పార్కింగ్ స్థలము వద్ద తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయవలెను.

<u>గమినిక :-</u>

ఎ) పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను కార్యనిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫిస్ నంబరు – 517501 అను చిరునామాకు పంపవలెను.

బి) ఈ ప్రతిని ఓ.యస్.డి, శ్రీనివాస కళ్యాణం ప్రాజెక్టు, మాధవం బిల్డింగ్, శ్రీనివాసం కాంప్లెక్స్, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను చిరునామాకు పంపవలెను.

సి) ఇతర వివరాలకు ఓ.యస్.డి, కార్యాలయ ఫోన్ నంబరు – 0877-2264153, తిరుపతి వారిని సంప్రదించవచ్చును.

దరఖాస్తునిదారుని సంతకం